క్లుప్తంగా

ఇసుక టిప్పర్ పట్టివేత



టిప్పర్‌ను పట్టుకున్న సిబ్బంది

తానూరు: మహారాష్ట్రలోని ధర్మాబాద్ నుంచి తానూరుకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను బుధవారం రాత్రి, మండలంలోని జౌలా(బి) వద్ద రెవెన్యూ సిబ్బంది, పోలీసులు పట్టుకున్నట్లు తహసీల్దార్ లింగమూర్తి తెలిపారు. అనంతరం టిప్పర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. గురువారం జరిమానా విధించినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. ఎస్సై శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పాఠశాలకు టీవీల వితరణ



టీవీలు అందిస్తున్న సాయినాథ్, తదితరులు

భైంసాటౌన్: పట్టణంలోని గుజిరిగల్లి శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలకు రూ.50వేల విలువైన రెండు ఎల్ఈడీ టీవీలను విరాళంగా అందజేశారు. ఆశ్రయ టీం సహకారంతో గుజ్జుల్‌వార్ కేదార్‌నాథ్ శరణ్య ఆధ్వర్యంలో ఆమె తండ్రి గుజ్జుల్‌వార్ సాయినాథ్ చేతుల మీదుగా గురువారం పాఠశాలలో అందించారు. న్యాయవాది రవీందర్‌సింగ్, విభాగ్ సహ కార్యదర్శి సరికొండ దామోదర్, ప్రబంధ కారిణి సమితి సభ్యులు సురేశ్, శివకుమార్, సుదర్శన్, ఆచార్యులు పాల్గొన్నారు.

దస్తురాబాద్ ఎస్సై బదిలీ

దస్తురాబాద్: మండలకేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న ఎస్సై శంకర్ జిల్లాకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయినట్లు గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి. నిర్మల్‌టౌన్‌లో పనిచేస్తున్న ఎస్సై సి.అశోక్ దస్తురాబాద్ ఎస్సైగా రానున్నారు.

నూతన కార్యవర్గం



ఎన్నికైన కార్యవర్గం

ఖానాపూర్: సూర్యవంశ ఆర్య కటికె సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖానాపూర్‌లోని విద్యానగర్‌లోని సంఘ భవనంలో జరిగిన సమావేశంలో కులపెద్ద బాలేకర్ రాజుచౌదరి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా బాలేకర్ రంజిత్, గౌరవ అధ్యక్షుడిగా గవాంకర్ రవి, ఉపాధ్యక్షుడిగా గొరేకర్ రాజు(స్టూడియో), ప్రధాన కార్యదర్శిగా ఎం.నాగు, కోశాధికారిగా జి. సాయిరాం ఎన్నికయ్యారు.

నియామకంపై హర్షం

కడెం: ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పడిగెల భూషణ్ నియమితులవడంపై ఆ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం కడెంలో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సమావేశంలో మాట్లాడారు. మండలానికి చెందిన వారినే చైర్మన్‌గా నలుగురు సభ్యులుగా నియమించేలా కృషి చేసిన ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి, జొన్నల చంద్రశేఖర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు రమేశ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు శంకర్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రెంకల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ముడికే మల్లేశ్‌యాదవ్, ముస్కు రాజు, కట్ల సాగర్, దేవేందర్, బబ్లూ, రఫీక్, సత్యం ఉన్నారు.

'పది'లో శతశాతమే లక్ష్యం



పాఠాలు చదువుతున్న విద్యార్థులు

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ జెడ్పీహెచ్‌ఎస్ పదో తరగతి విద్యార్థులకు హెచ్‌ఎం నరేందర్‌రావు ఆధ్వర్యంలో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే లక్ష్యంగా ఉదయం 7:30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నట్లు హెచ్‌ఎం పేర్కొన్నారు. విద్యార్థులు ఖాళీ కడుపుతో ఉండకుండా అల్పాహారం, స్నాక్స్ అందజేస్తున్నామని వివరించారు.

ముగిసిన వేడుకలు

లోకేశ్వరం: మండలంలోని భాగాపూర్ శ్రీలక్ష్మీ నారా యణ స్వామి సహిత రాజ్యలక్ష్మీ వేడుకలు వైభవంగా జరుతున్నాయి. భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. గురువారం శాంతిపఠం, హోమం, జయాదులు, పూర్ణాహుతి, అన్నప్రసాదం, కల్యాణం కనువిందుగా జరిపారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వేదపండితుడు సంతోష్ జోషి, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్, కృష్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి తదితరులుఉన్నారు.

చదువుతోనే భవిష్యత్ అని నమ్మి..



నియామక పత్రం చూపుతున్న రాజేందర్

లక్ష్మణచాంద:మండలంలోని బాబాపూర్ గ్రామంలో వ్యవసాయ కుటుంబమైన బుర్క లక్ష్మి-చిన్నయ్య దంపతుల కుమారుడు రాజేందర్ జూనియర్ అధ్యాపకుడిగా ఎంపికయ్యాడు. తల్లిదండ్రుల కష్టాలు చూస్తూ పెరిగిన రాజేందర్.. చదువుతోనే బంగారు భవిష్యత్ ఉంటుందని బలంగా నమ్మేవాడు. గతంలో జూనియర్ లెక్చరర్(వృక్షశాస్త్రం)గా ఎంపికై రాచాపూర్ జ్యోతిబా గురుకులంలో పనిచేస్తున్నాడు. అక్కడా విధులు నిర్వర్తిస్తూనే టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన పరీక్షలో సత్తా చాటి 28వ ర్యాంక్ సాధించాడు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నియామక పత్రం అందుకొని కడెం పెద్దూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోస్టింగ్ తీసుకున్నాడు.

విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే..



నియామకపత్రం చూపుతున్న శ్రీకాంత్

లక్ష్మణచాంద: మండలంలోని పార్‌పెల్లి గ్రామానికి చెందిన రాజారపు గంగాధర్-లక్ష్మి దంపతుల కుమారుడైన రాజారం శ్రీకాంత్ జూనియర్ అధ్యాపకుడిగా ఎంపికయ్యారు. శ్రీకాంత్ రాచాపూర్ జ్యోతిబా గురుకులంలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే ఖాళీ సమయం దొరికినప్పుడల్లా పుస్తకాలతో కుస్తీ పట్టారు. ఇటీవల టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన పరీక్షలో ప్రతిభ కనబర్చి హిస్టరీ విభాగంలో 40వ ర్యాంకు సాధించారు. బుధవారం హైదరాబాద్‌లో నియామకపత్రం అందుకున్నాడు. నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం అయిలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోస్టింగ్ తీసుకున్నారు.

మన కష్టం వృథాగా పోదు..



నియామకపత్రం చూపుతున్న మహేశ్

లక్ష్మణచాంద: మండలంలోని రాచాపూర్ జ్యోతిబాపూలే గురుకులంలో హిందీ లెక్చరర్‌గా పనిచేస్తున్న మహేశ్ ఇటీవల టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన పరీక్షలో ప్రతిభ కనరిచాడు. రాష్ట్రంలోనే ద్వితీయ ర్యాంకు సాధించి మళ్లీ జూనియర్ కళాశాలకు లెక్చరర్‌గా వెళ్లనున్నాడు. హైదరాబాద్‌లో నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన యువతకు కొన్ని సూచనలు చేశారు. సెల్‌ఫోన్‌కు, సోషల్ మీడియాకు దూరం ఉంటూ మహనీయుల జీవిత కథలు చదవడం అలవాటు చేసుకుంటే మనలో ఎంతో మార్పు వస్తుంది. మనం పడ్డ కష్టం వృథాగా పోదని.. ఒకే లక్ష్యం నిర్దేశించుకొని కష్టపడితే విజయం సాధిస్తారని చెప్పుకొచ్చాడు.

కామ దహనం.. ముందస్తు హోలీ



లోకేశ్వరం: రాజుర ప్రాథమిక పాఠశాలలో..



కాముడి దహనంలో పాల్గొన్న ప్రజలు



భైంసాలో పూలు చల్లుకుంటూ హోలీ జరుపుకొంటున్న మార్వాడీ మహిళలు, సంఘ సభ్యులు



నిర్మల్‌లోని విజయ పాఠశాలలో..



తానూరు : ఎల్వి ప్రాథమిక పాఠశాలలో రంగులు చల్లుకుంటున్న చిన్నారులు



నిర్మల్‌లోని వశిష్ట ఇంపల్స్ పాఠశాలలో..



భైంసాలోని భవానీచౌక్‌లో కామదహనం



కుంటాలలో కామ దహనం



కుభీర్‌లోని ఓ పాఠశాలలో కామ దహనం



భైంసారూరల్: మహాగాంలో సహజ రంగుల తయారీ విధానం వివరిస్తున్న ఉపాధ్యాయులు



లక్ష్మణచాందలో రంగుల బండితో వస్తున్న యువత



దస్తురాబాద్ కేజీబీవీలో విద్యార్థినుల సందడి

- పాఠశాలల్లో రంగులు చల్లుకున్న విద్యార్థులు

భైంసాటౌన్: హోలీ పండుగ పురస్కరించుకొని గురువారం పట్టణంలోని పురాణబజార్‌లో మార్వాడీ సంఘం ఆధ్వర్యంలో పూల్ రంగోళి నిర్వహించారు. కాలనీలోని రాధాకృష్ణ భవన్ నుంచి రాధాకృష్ణుల వేషధారణలో ఉన్న చిన్నారులతో కలిసి భజనలు, కీర్తనలు చేస్తూ గోశాలకు చేరుకున్నారు. అక్కడ సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం గోశాలలోని ఆవులకు నైవేద్యాలు సమర్పించారు. మార్వాడీ సంఘ ప్రతినిధులు మున్నా లడ్డా, గోవింద్ మంధాని, శ్యాంసుందర్ మంధాని, ప్రదీప్ లడ్డా పాల్గొన్నారు.

తానూరు: తానూరు, ముధోల్ మండలాల్లోని గ్రామాల్లో గురువారం కాముడి దహనం నిర్వహించారు. చిన్నారులు కట్టెలను ఒకచోట చేర్చి పూజలు నిర్వహించి దహనం చేశారు.

భైంసాటౌన్: పట్టణంలో గురువారం సాయంత్రం కామదహనం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కాలనీల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలు కాముడి చుట్టూ ప్రదక్షిణలు వేసి నిప్పురవ్వలను ఇళ్లకు తీసుకెళ్లారు. వాటిపై శనగలు, కుడుకలు కాల్చుకుని ప్రసాదంగా తినడం ఆనవాయితీ అని స్థానికులు పేర్కొన్నారు.

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని విజయ పాఠశాలలతోపాటు వశిష్ట ఇంపల్స్ ఈ టెక్నో పాఠశాలలో గురువారం ముందస్తు హోలీ సంబరాలు నిర్వహించారు. విజయ పాఠశాల ప్రిన్సిపాల్ సామ మోహన్‌రెడ్డి, కరస్పాండెంట్ నాగభూషణం, విజయలక్ష్మి.. వశిష్ట ఇంపల్స్ పాఠశాల చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ప్రిన్సిపాల్ మాధవి, అకాడమిక్ డైరెక్టర్ దేవదాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తానూరు: మండలంలోని ఎల్వి ప్రాథమిక పాఠశాలతోపాటు తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కుభీర్:మండలకేంద్రంలోని చాణుక్య సంస్కృతీ పాఠశాలలో కాముడి దహనంతోపాటు ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీసరస్వతీ శిశు మందిర్‌లోనూ వేడుకలు జరిగాయి. కరస్పాండెంట్ పి.సతీశ్, ప్రిన్సిపాల్ నరేశ్, ప్రధానాచార్యులు హన్మండ్లు, ఉపాధ్యాయులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలకేంద్రంలో గురువారం హోలీ పండుగ పండుగ నిర్వహించుకున్నారు. వీడీసీ ఆధ్వర్యంలో రంగుల డబ్బాలతో కూడిన ట్రాక్టర్‌ను వీధుల్లో తిప్పుతూ రంగులు చల్లారు.

లోకేశ్వరం: మండలంలోని రాజూర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా హోలీ పండుగను జరుపుకొన్నారు. హెచ్‌ఎం రాజేశ్వర్, ఉపాధ్యాయులు నాగభూషన్ పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని పెంచికల్‌పాడ్ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులు హోలీ సంబురాలు నిర్వహించారు. హెచ్‌ఎం ఫణిందర్, ఉపాధ్యాయురాలు దేవిక, అంగన్‌వాడీ టీచర్ శ్యామల, వీవీ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలో గురువారం రాత్రి కాముడి దహనం నిర్వహించారు. కుంటాల పటేల్ రాఘవేందర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు కామునికి కుడుకల, చక్కెర పేర్లు వేసి బోనాన్ని నైవేద్యంగా సమర్పించారు. మేలు జరగాలని కోరుతూ శనగలను ప్రసాదంగా స్వీకరించారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలో కామదహనం నిర్వహించారు. నరహరిశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల చేశారు. నాయకులు పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలోని మహాగాం, వాలేగాం, కుంసర గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయులు.. మోదుగ పూలతో రంగులు తయారు చేసుకునే విధానంపై వివరించారు. పాఠశాలలో తయారు చేసిన సహజ రంగులను పిల్లలకు అందించారు. కార్యక్రమంలో మహాగాం, వాలేగాం పాఠశాలల హెచ్‌ఎంలు దేవిదాస్, రాధిక, ఉపాధ్యాయులు నంగి కృష్ణ, నరేందర్‌రెడ్డి, హరీశ్, రాగిణి, సోనియా, కవిత, లక్ష్మణ్, దత్తాత్రి ఉన్నారు.

సోన్: మండలంలోని కడ్తాల్ ప్రాథమిక పాఠశాలలో హోలీ వేడుకలు నిర్వహించారు. హెచ్‌ఎం రమేశ్ బాబు, ఉపాధ్యాయులు మంగమ్మ, రాధ, విజయ వాణిలు ఉన్నారు.

పశువైద్య శిబిరం

భైంసారూరల్: మండలంలోని చుచుంద్ గ్రామంలో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలోని 981 మూగజీవాలకు టీకాలు వేసి మందులు అందించారు. కార్యక్రమంలో చైర్మన్ ఆనంద్‌రావుపటేల్, పశువైద్యాధికారి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

చెక్‌డ్యామ్ నిర్మాణం నిలిపివేయాలి

సోన్: మండలంలోని జాఫ్రాపూర్ సమీపంలో స్వర్ణ నదిపై చేపట్టిన చెక్‌డ్యాం నిర్మాణంను నిలిపివేయాలని గురువారం నీటిపారుదలశాఖ అధికారులకు వీడీసీ ఆధ్వర్యంలో గ్రామస్తులు వినతిపత్రం అందించారు. స్వర్ణ నది వరద సమీపంలోని పంటల్లోకి, ఇళ్లలోకి రావడంతో ఇబ్బందులు పడుతున్నామని.. చెక్‌డ్యాం నిర్మిస్తే మరింత నష్టం కలుగుతుందని విన్నవించారు.

హాజరు శాతం పెంచాలి

లోకేశ్వరం: పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం పెంచాలని ఎంఈవో చంద్రకాంత్ అన్నారు. గురువారం మండలంలోని గడ్‌చాంద, ధర్మోర గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. హెచ్‌ఎంలు సాయాగౌడ్, శ్రీనివాస్ ఉన్నారు.

ఫుడ్ ఫెస్టివల్

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని ప్రియదర్శినినగర్ ఎస్ఆర్ డీజీ పాఠశాలలో గురువారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు పలు రకాల వంటకాలను తయారు చేసుకొచ్చి స్టాళ్లుగా ఏర్పాటు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు స్టాళ్లను పరిశీలించి విద్యార్థుల వంటకాలను రుచి చూశారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

ఖానాపూర్: వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వేసవిలోనే ముందస్తుగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఎంపీవో రత్నాకర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని రాజురా, చందునాయక్ తండా గ్రామాల్లో పర్యటించి మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛ నిర్మల్ కార్యక్రమంలో భాగంగా వర్షాకాలంలో నీటి ప్రభావం ఉండే లోతట్టు ప్రాంతాల్లో ఇప్పటి నుంచే చర్యలు చేపట్టాలని కోరారు. ఈ నెలఖారులోగా గ్రామాల్లో వందశాతం పన్నుల వసూలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులు తనిఖీ చేశారు. వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ షెడ్లు, నర్సరీలను పరిశీలించారు. వారి వెంట పలువురు ఉన్నారు.

'పది' విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



ఖానాపూర్ : పరీక్ష ప్యాడ్లు అందిస్తున్న పూర్వవిద్యార్థులు

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1981-82 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు గురువారం తాము చదివిన పాఠశాలకు వచ్చి పదోతరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ధైర్యం చెప్పి.. పరీక్షప్యాడ్లు, పెన్నులు అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రాజలింగం, ముత్యం, గంగాసాగర్, నరేశ్, శ్రీనివాస్, కిషన్‌రెడ్డి, జీవన్, ఆశన్న తదితరులు ఉన్నారు.

కేఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

సారంగాపూర్: మండలంలోని కౌట్ల(బి), సారంగాపూర్, మలక్‌చించోలి గ్రామాల్లోని ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కోర్వ నవీన్ రామకృష్ణారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్షాప్యాడ్లు, పెన్నులు, డిక్షనరీలను ట్రస్ట్ సభ్యుడు నవీన్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 21నుంచి ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంతంగా రాయాలని సూచించారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు విజయ, మహేందర్, దశరథ్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నర్సయ్య, ఏఎంసీ డైరెక్టర్ పోతారెడ్డి, నారాయణరెడ్డి, జగదీశ్, భోజన్న, లక్ష్మణ్, సత్యం, రమేశ్ తదితరులు ఉన్నారు.

తానూరు మండలంలో..

తానూరు: మండలంలోని ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం గ్రామ యువజన యూత్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఎంఈవో నరేందర్, ఉపాధ్యాయులు శంకర్, భూమన్న యాదవ్, యూత్ కమిటీ సభ్యులు విష్ణు, సురేకాంత్, సాయినాథ్, కృష్ణ, సంజుపటేల్, ఇర్వంత్ పటేల్, నాగనాథ్, గణేశ్, శంకర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మామడ మండలంలో..

మామడ: పరీక్షలకు భయపడొద్దని ఎస్సై సందీప్ అన్నారు. గురువారం మండలంలోని పొన్కల్, మామడ జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు పరీక్షప్యాడ్లు, పెన్నులను ఎస్ఆర్ డిజిటల్ క్యాంపెయిన్ ఆధ్వర్యంలో ప్రతినిధులు కాలగిరి నరేశ్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి అందించారు. హెచ్‌ఎం అరవింద్‌కుమార్, నాయకులు గంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, భూమేశ్వర్, రాజారెడ్డి, శేఖర్, రఫీ, బాపయ్య తదితరులు పాల్గొన్నారు.

స్పందించారు.. పరిష్కరించారు



సీసీ రోడ్డుపై మట్టికుప్పలు తొలగించిన దృశ్యం



పూడిక తొలగించిన డ్రైయినేజీ

సాక్షి ఎఫెక్ట్..

భైంసాటౌన్: పట్టణంలోని ఎనిమిదో వార్డు పరిధి హనుమాన్‌నగర్ కాలనీకి వెళ్లే మార్గంలో నిర్మించిన సీసీ రోడ్డుపై నీరు నిల్వ చేసేందుకు పోసిన మట్టి తొలగించకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడేవారు. దీనిపై ఈనెల 2న 'సాక్షి'లో రోడ్డు నిర్మించారు.. మట్టిని మరిచారు శీర్షికన కథనం ప్రచురితమైంది. ఎంపీడీవో కార్యాలయం మార్గంలో డ్రెయినేజీలో చెత్త పేరుకుపోయి మురుగునీరు రోడ్డుపై పారుతోంది. దీనిపై సాక్షిలో ఈనెల 3న మురుగునీటితో దుర్గంధం శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు.. సీసీ రోడ్డుపై మట్టి తొలగించడంతోపాటు సైడ్ బెర్మ్ వేయించారు. అలాగే ఎంపీడీవో కార్యాలయ మార్గంలో డ్రెయినేజీలోని పూడిక తొలగింపజేశారు. మురుగునీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా శిథిలావస్థకు చేరిన కల్వర్టు స్థానంలో ఎత్తు పెంచి కొత్తది నిర్మించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

కాంగ్రెస్ నాయకుల నిరసన



ఖానాపూర్‌లో ఫ్లెక్సీని దహనం చేస్తున్న నేతలు



కడెంలో ఫ్లెక్సీని దహనం చేస్తున్న నాయకులు

ఖానాపూర్: శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆయన ఫ్లెక్సీని పట్టణంలోని జగన్నాథ్‌రావు చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. జగదీశ్వర్ రెడ్డి తక్షణమే స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జగదీశ్వర్‌రెడ్డిని బీఆర్ఎస్ నుంచి, పదవి నుంచి బర్తరఫ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేశ్, మున్సిపల్ మాజీ చైర్మన్ చిన్నం సత్యం, నాయకులు షౌకత్‌పాషా, ద్యావతి రాజేశ్వర్, కదార్ల గంగనర్సయ్య, నేత శ్యాం, శంకర్, రాజేశ్వర్, శ్రీనివాస్, నయీం, నర్సయ్య, రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

కడెం: స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి చేసిన వాఖ్యలకు నిరసనగా కడెంలో కాంగ్రెస్ నాయకులు జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఏఎంసీ చైర్మన్ పడిగెల భూషణ్, పొద్దుటూరి సతీశ్ రెడ్డి, రమేశ్, శంకర్, సత్యం, రాజు, శ్రీనివాస్, యాదగిరి, జలజ, సాగర్ తదితరులున్నారు.

దస్తురాబాద్: మండలకేంద్రంలో జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేశ్, రంజిత్, నాగరాజు తదితరులున్నారు.

మరమ్మతు

ఖానాపూర్: పట్టణంలోని ఐదో వార్డు పరిధి ఇంద్రానగర్‌లో తాగు నీటి మోటారుకు మున్సిపల్ సిబ్బంది గురువారం మరమ్మతు చేశారు. మోటారు పని చేయకపోవడంతో తాగునీరు రావడం లేదని మాజీ కౌన్సిలర్ పరిమి లత-సురేశ్, కాలనీవాసులు మున్సిపల్ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మున్సిపల్ అధికారులు, సిబ్బంది మోటారు మరమ్మతు చేసి బోరుకు బిగించడంతో సమస్య పరిష్కారమైంది.

బాబా ఆలయంలో పూజలు

కుంటాల:రెండో షిర్డీగా పేరు గాంచిన మండలంలోని కల్లూరు సాయిబాబా ఆలయంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం గోపూజ, బాబాకు మంగళస్నానం, అభిషేకం, అలంకరణ, అర్చన తదితర కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

జువ్వి చెట్టుకు పూజలు



పూజలు చేస్తున్న గ్రామస్తులు

కుంటాల:మండలంలోని సూర్యాపూర్ రాజరాజేశ్వరస్వామి ఆలయ సమీపంలో ఉన్న జువ్వి చెట్టుపై వినాయకుడి రూపం దర్శనమివ్వడంతో భక్తులు బుధవారం సాయంత్రం నుంచి పూజలు చేస్తున్నారు. గురువారం వేద పండితుడు భగవాన్ జోషి ఆధ్వర్యంలో వినాయకుడి ప్రతిమకు పూజలు చేశారు. మహిళలు మంగళహారతులతో వచ్చి కోరికలు నెరవేరాలని ముడుపులు కట్టారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సబ్బని ముత్తేశ్, వైస్ చైర్మన్ కుభీర్ రాజన్న, వీడీసీ చైర్మన్ కమలాకర్, గజ్జారాం తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, ఐపిఓ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నిర్మల్
99516 02888
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
నిర్మల్ మరియు ముధోల్ :
జి.గంగాధర్ - 7997958182
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899